మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
సోమవారం | 19 | అక్టోబర్ | 2026 | పేజీలు : 07



2వ పేజీలో

## నర్సీపట్నంలో వ్యాపార సంస్థల పై జీఎస్టీ అధికారుల తనిఖీలు

**నర్సీపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుతాపల్లి శ్రావణ్‌కు చెందిన వ్యాపార సంస్థల్లో జీఎస్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన రికార్డులు, కొనుగోలు, అమ్మకాల బిల్లులు, స్టాక్ వివరాలను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీలపై 123్జ ప్రతినిధి అధికారులను వివరణ కోరగా, క్యాజువల్ తనిఖీల్లో భాగంగానే షాపును తనిఖీ చేశామని, రికార్డుల పరిశీలన చేసి అనంతరం పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తామని

# ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ రెడ్డి రాష్ట్రపతి పాలన డిమాండ్

- క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తూ ప్రభుత్వంపై నిందలా?
- స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**అమరావతి , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ వైఎస్సార్‌సీపీ చేస్తున్న డిమాండ్ రాజకీయ దృష్టిమళ్లింపు ఎత్తుగడ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తూ, మరోవైపు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ప్రచారం చేయడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రపతి పాలన పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కోరారు. జగన్‌రెడ్డి తో పాటు వైసీపీ ముఠాపై ఉన్న క్రిమినల్ కేసుల అంశాన్ని ప్రస్తావిస్తూ.. అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డి 16 నెలల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. గతంలో సీబీఐ ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు వచ్చిన సందర్భంలో గొడ్డలిపార్టీ వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. వారిపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా రాష్ట్రపతి పాలన



2వ పేజీలో

డిమాండ్‌తో ప్రజల దృష్టిని మళ్లించాలని చూడటం రాజకీయ కపటత్వమని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో గొడ్డలిపార్టీ వ్యవహరించిన తీరును ప్రజలు గుర్తుంచుకున్నారని పల్లా అన్నారు. ప్రస్తుతం కూడా క్షేత్రస్థాయిలో వివాదాలు సృష్టిస్తూ, మరోవైపు మీడియా ముందుకు వచ్చి రాష్ట్రపతి పాలన కోరడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్రిక్తతలను పెంచి, ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు గత పాలనలో తమ వ్యవహార శైలిపై వైసీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు

# ద్వారక సబ్ - డివిజన్ పరిధిలో నిషేధిత ఉత్తర్వులు - 30 రోజుల పాటు అమలు

ద్వారకా ఏసీపీ హెచ్ మల్లేశ్వరావు



**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరం, ద్వారక సబ్-డివిజన్ పరిధిలోని ద్వారక పోలీస్ స్టేషన్, ఎంవిపి కాలనీ పోలీస్ స్టేషన్ మరియు ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం, ఇండియన్ పోలీస్ యాక్ట్, 1861 లోని సెక్షన్ 30 ప్రకారం నిషేధిత ఉత్తర్వులు తేదీ 18.10.2026 నుండి తేదీ 17.11.2026 వరకు (30 రోజులు) అమలులో ఉంటాయని ద్వారకా ఏసీపీ మల్లేశ్వరావు తెలియపరిచారు ఈ కాలంలో ఎవరూ కూడా సంబంధిత పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందకుండా ఎటువంటి ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదు. అనుమతి లేకుండా నిర్వహించినచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అని ఏసీపీ హెచ్చరించారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ వి వెంకట్రావు !

- ఓటీపీలు, అనుమానాస్పద లింకులతో జాగ్రత్త.. ప్రజలకు ఎస్ఐ వెంకట్రావు సూచనలు
- చూచిరేవుల గూడెంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**కూనవరం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూనవరం ఎస్ఐ వెంకట్రావు సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చూచిరేవుల గూడెం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రావు మాట్లాడుతూ, ఫోన్ కాల్స్ ద్వారా కుటుంబ సభ్యులకు ప్రమాదం జరిగిందని చెప్పి డబ్బులు వసూలు చేసేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. బహుమతుల పేరుతో వచ్చే అనుమానాస్పద





2వ పేజీలో

లింకులను తెరవకూడదని, అపరిచితులకు ఆధార్ కార్డులు, వ్యక్తిగత వివరాలు అందించకూడదని హెచ్చరించారు. పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చే విషయంలో

# ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్ రెడ్డి రాష్ట్రపతి పాలన డిమాండ్

**ఒకటి తరువాయి**

తీసుకుం టోందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్ దాఖలు చేయడంతోపాటు, ప్రతి ఓటరు భయం లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ రెచ్చగొట్టే ప్రకటనలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను గమనించాలని ఆయన కోరారు. రాష్ట్రపతి పాలన పేరుతో రాజకీయ గందరగోళం సృష్టించడం మానుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ వి వెంకట్రావు !

**ఒకటి తరువాయి**

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా వారిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని తెలిపారు. చిన్నారులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించి, సురక్షితమైన స్పర్శకు, అసురక్షితమైన స్పర్శకు మధ్య తేడాను వివరించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో వ్యాపార సంస్థలపై జీఎస్టీ అధికారుల తనిఖీలు

**ఒకటి తరువాయి**

అధికారులు తెలిపారు. నిన్న శనివారం జనసేన పార్టీ చైర్మన్ అభ్యర్థిగా అద్దేపల్లి సౌజన్యకు నామినేషన్ కార్యక్రమంలో మద్దతుగా మున్సిపల్ కార్యాలయంకు వెల్లడం తో +ఈ అధికారులు దాడులు చేశారని పలువురు బహిరంగా మాట్లాడు కుంటున్నారు. తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల పరిశీలన అనంతరం వెల్లడికానున్నాయి..

# రాష్ట్రపతి పాలన డిమాండ్ ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ ఎత్తుగడ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




**గాజువాక , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** గొడ్డలిపార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేయడం ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. క్షేత్రస్థాయిలో అలజడులకు కారణమవుతూ, మరోవైపు రాష్ట్రపతి పాలన కోరడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. వైసీపీ నేతలపై ఉన్న కేసులు, గతంలో వారు అనుసరించిన తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. వైసీపీ నేతల ప్రకటనలతో ప్రభావితం కాకుండా వాస్తవాలను గమనించాలని ప్రజలకు పల్లా శ్రీనివాసరావు గారు విజ్ఞప్తి చేశారు.

# 67 వ వార్డు వైసీపీ అభ్యర్థిగా జియ్యాని సత్య



**విశాఖ , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా... అభ్యర్థుల నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది. ఈరోజు చివరి రోజు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు.. స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో భాగంగా 67వ వార్డు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జియాని సత్య తన నామినేషన్ను దాఖలు చేశారు. తొలత వార్డులో ర్యాలీగా ప్రారంభమై డప్పు వాయిద్యాలతో, డీజే సౌండ్లతో భారీ ర్యాలీ నిర్వహించి ఎన్ఏడి కొత్త రోడ్డ లోగల జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ తన భర్త జియాని మారుతి తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ను సమర్పించారు.

# మహానవమి సందర్భంగా నేటి పీజీఆర్ఎస్ రద్దు

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు

**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** మహానవమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 19వ తేదీ సోమవారం సెలవు ప్రకటించిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జనసేన 48 వ వార్డు అభ్యర్థి బొడ్డేటి కృష్ణరామరాజు నామినేషన్ కార్యక్రమం



**విశాఖ , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** విశాఖ జీవీఎంసీ ఎన్నికల్లో 48వ వార్డు నుంచి బరిలోకి దిగుతున్న జనసేన కార్యకర్తలు , వీర మహిళలు, అభిమానులు- భారీ బైక్ ర్యాలీ తో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు నుండి వార్డు వీధుల్లో ఊరేగింపు నిర్వహించడమైంది. ఈ నామినేషన్ సందర్భంగా జనసైనికులు, అభిమానుల్లో ఉత్సాహం – వరుణుడు వర్షాన్ని కురిపిస్తున్నా కూడా ఊరేగింపు సాగింది. ప్రధాన మార్గాల్లో జనసైనికులు జై జనసేన, జై పవన్ కళ్యాణ్ నినాదాలతో ర్యాలీ హోరెత్తించారు. 48 వ వార్డులో జనసేన జెండా ఎగరడం ఖాయమని అభ్యర్థి బొడ్డేటి కృష్ణరామరాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఇచ్చాపురం మున్సిపల్ పీఠం మాదే-ఎమ్మెల్యే అశోక్ ధీమా

## పార్టీని ఎవరు వీడటం లేదని స్పష్టం

**కవిటీ , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వేడి మరింత పెరిగింది. మున్సిపల్ చైర్పన్ పదవికి కూటమి తరఫున టీడీపీ అభ్యర్థి ఆశి లీలారాణి నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆమె.. తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బెందాళం అశోక్ మాట్లాడుతూ.. ఇచ్చాపురం మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన ఆరు ఎన్నికల్లో ఒక్కసారి మాత్రమే కూటమి విజయం సాధించిందని గుర్తు చేశారు. అయితే ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపల్ పీఠాన్ని వదులుకునే ప్రసక్తే లేదని



స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఆశించిన సీట్లు దక్కకపోతే నాయకులు, కార్యకర్తల్లో కొంత అసంతృప్తి, అలకలు ఉండ మి ముందుకు సాగుతుండగా.. ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

# నాలుగు వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేసిన మాజీ కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి 91, 93, 95, 96

## వార్డు సీటు ఖరారు అయ్యే వరకు పోటీకి సిద్ధం.. జనసేన సైనికుల అండతో ముందడుగు



**గాజువాక , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** 2026 గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 74వ వార్డు మాజీ కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి నాలుగు వార్డుల్లో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వంలో కార్పొరేటర్ అభ్యర్థుల సీట్ల కేటాయింపు ఇంకా ఖరారు కాని నేపథ్యంలో, తనకు అనుకూలంగా ఉన్న 91, 93, 95, 96 వార్డుల్లో నామినేషన్లు వేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తిప్పల వంశీ రెడ్డి మాట్లాడుతూ.. తనకు రాజకీయ అనుభవంతో పాటు వివిధ వార్డుల్లోని ప్రజల సమస్యలు, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ప్రజలతో తనకున్న అనుబంధం, ప్రతి వార్డుపై తనకున్న పట్టును దృష్టిలో ఉంచుకుని నాలుగు వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూస్తానని, తనకు అనుకూలమైన వార్డులో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పాటు కూటమి పెద్దల సహకారం తనకు ఉంటుందనే నమ్మకం ఉందన్నారు. జనసేన సైనికుల అండే తన ధైర్యమని.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానని తిప్పల వంశీ రెడ్డి తెలిపారు. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటూనే, తనకు అవకాశం లభించిన వార్డులో ప్రజల మద్దతుతో విజయం సాధించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్ అభ్యర్థుల సీట్ల కేటాయింపుపై కూటమి నాయకత్వం తీసుకునే నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న తిప్పల వంశీ రెడ్డి, నాలుగు వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



# స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు!

## పోటీకి ఆశావహుల వివరాలు సేకరణ.. పార్టీ బలోపేతంపై చర్చ



**కూనవరం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అరకు పార్లమెంట్ ఎన్నికల కమిటీ సభ్యుడు మచ్చ వినయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కూనవరం మండల జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్లు, పోటీకి ఆసక్తి చూపుతున్న ఆశావహులు, పొత్తుల్లో భాగంగా పోటీ చేసే స్థానాలపై చర్చించారు. రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేయాలనుకునే ఆశావహులు తమ వివరాలను పార్లమెంట్, అసెంబ్లీ కమిటీలకు తెలియజేయాలని వినయ్ ప్రసాద్ సూచించారు. బూత్ ఇన్‌ఛార్జీల నియామకం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం, ఎన్నికల కార్యాచరణపై సమీక్షించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు దాసరి నరేంద్ర, కుంజా అనిల్, బండారు సాంబశివరావు, మల్లంపల్లి హేమంత్ గాంధీ, బుడుగులు బద్రి, వేముల రత్నకుమారి, గండికోట పండు, పోతునూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై వి.వెంకటరావుని కలిసిన జనసేన నాయకులు

## ప్రశాంత ఎన్నికలకు సహకరిస్తాం : జనసేన నేతలు



**కూనవరం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** కూనవరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటరావును ఆదివారం జనసేన పార్టీ మండల ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి నరేంద్ర, బండారు సాంబశివరావు, మల్లంపల్లి హేమంత్ గాంధీ, గండికోట పండు, బుడుగుల బద్రి, పోతునూరి శ్రీరామ్, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పదవికి మొత్తం 29 అభ్యర్థులు 39 నామినేషన్లు దాఖలు

## మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.దయానిధి

**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికల పోటీకి సంబంధించి మేయర్ పదవికి 29 అభ్యర్థులు 39 నామినేషన్ దాఖలు చేశారని మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.దయానిధి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

**పార్టీ వారిగా దాఖలైన నామినేషన్లు వివరాలు**

బీఎస్పీ పార్టీ నుండి కరణం కీర్తన గ్రేస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి వెంకటలక్ష్మి జెర్రిపోతుల, ఉష్నారా పర్వీన్, దేవర నాగ సునంద దేవి (2), ప్రియాంక దండి (2), షేక్ దౌలతునిషా (2), భోర సంతోషి (1), మొత్తం 9 సెట్లు, తెలుగుదేశం పార్టీ నుండి శ్రావణి ముక్క (3), సేనాపతి వసంత ఒక నామినేషన్, మొత్తం 4 సెట్లు, వైయస్సార్సీపి నుంచి వరుదు కళ్యాణి (3), పేడాడ రమణకుమారి (1), వెంకట విజయ కుమారి తిప్పల(1), మొత్తం 5 సెట్లు, ఇతర పార్టీలు నమ్మి భవాని (2), కొప్పుల సత్యవాణి, వట్టికొల్ల సరోజ దేవి, చింతాడ పద్మిని, దాసరి లక్ష్మీసంధ్య, శైలజ తలుపుల, మొత్తం 7 సెట్లు, స్వతంత్రులు వియ్యపు ఉమా, పకృతి సి వి వి ఏ ఆర్ కె దేవిక, వాంద్రాసి శాంతి కుమారి (2), వాడమొదుల పద్మ, కనికిల్లి లక్ష్మి, గొంప వెంకట పద్మావతి, పదిరెడ్ల వరలక్ష్మి, పులిచెర్ల రాజేశ్వరి, పెద్దాడ కీర్తి, ఫ్యాన్సీనమ్మ అత్తిలి, లిఖిత లండ (2), మొత్తంగా 13 సెట్లు కాగా 16 నుంచి 18 వ తేదీ వరకు మేయర్ పదవికి 29 మంది అభ్యర్దులు 39 నామినేషన్లను దాఖలు చేశారని మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.దయానిధి తెలిపారు. 17వ తేదీన ఏడు నామినేషన్లు, 18వ తేదీన 32 నామినేషన్లు మొత్తంగా 39 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆయన తెలిపారు.

**BREAKUP FOR GVMC MAYOR NOMINATIONS (CUMMULATIVE i.e., upto 18.10.2026)**

| Sl. No. | Candidate Name | Nominations Filed on 17.10.2026 | Nominations Filed on 18.10.2026 | Total Nominations in Same Name | Party Claimed |
|---|---|---|---|---|---|
| 1 | Varudu Kalyani | 1 | 2 | 3 | YSRCP |
| 2 | Nammi Bhavani | 2 | 0 | 2 | BCY |
| 3 | Viyyapu Uma | 1 | 0 | 1 | Independent |
| 4 | Karanam Keerthana Grace | 1 | 0 | 1 | BSP |
| 5 | Pakruthi C.V.V.A.R.K. Devika | 1 | 0 | 1 | Independent |
| 6 | Vandrasi Santhi Kumari | 1 | 1 | 2 | independent |
| 7 | Koppula Satyavani | 0 | 1 | 1 | AAP |
| 8 | Sravani Mukka | 0 | 3 | 3 | TDP |
| 9 | Pedada Ramani Kumari | 0 | 1 | 1 | YSRCP |
| 10 | Venkata Lakshmi Jerripothula | 0 | 1 | 1 | INC |
| 11 | Usnara Parveen | 0 | 1 | 1 | INC |
| 12 | Vattikolla Saroja Devi | 0 | 1 | 1 | ALL INDIA FORWARD BLOCK |
| 13 | Vadamodula Padma | 0 | 1 | 1 | Independent |
| 14 | Chintada Padmini | 0 | 1 | 1 | Janata Dal Secular |
| 15 | Kanikilli Lakshmi | 0 | 1 | 1 | Independent |
| 16 | Gompa Venkata Padmavathi | 0 | 1 | 1 | Independent |
| 17 | Pediredla Varalakshmi | 0 | 1 | 1 | Independent |
| 18 | Dasari Lakshmi Sandhya | 0 | 1 | 1 | Praja Prasthanam |
| 19 | Sailaja Talupula | 0 | 1 | 1 | Praja Prasthanam |
| 20 | Venkata Vijaya Kumari Tippala | 0 | 1 | 1 | YSRCP |
| 21 | Devara Naga Sunanda Devi | 0 | 2 | 2 | INC |
| 22 | Priyanka Dandi | 0 | 2 | 2 | INC |
| 23 | Pulicherla Rajeshwari | 0 | 1 | 1 | Independent |
| 24 | Peddada Keerthi | 0 | 1 | 1 | Independent |
| 25 | Shaik Dhoulathunisha | 0 | 2 | 2 | INC |
| 26 | Francinamma Attilli | 0 | 1 | 1 | Independent |
| 27 | Bora Santhoshi | 0 | 1 | 1 | INC |
| 28 | Senapathi Vasantha | 0 | 1 | 1 | TDP |
| 29 | Likhitha Landa | 0 | 2 | 2 | Independent |

# వైఎస్సార్‌సీపీలో అంతర్గత విభేదాలు బట్టబయలు!

**- పార్టీకి శ్యామల విజయరెడ్డి రాజీనామా..**
**- చింతూరు రాజకీయాల్లో చర్చనీయాంశం**

**పోలవరం జిల్లా (చింతూరు , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** చింతూరు మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంత కాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు, నాయకత్వ లోపాలు, కుమ్ములాటల నేపథ్యంలో శ్యామల విజయరెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు వాట్సాప్ గ్రూపుల ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించడంతో పార్టీ శ్రేణుల్లోనూ రాజకీయ వర్గాల్లోనూ దీనిపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.

**కార్యకర్తలకు అండగా నిలవలేకపోతున్నాననే ఆవేదన!**

గత కొన్ని సంవత్సరాలుగా వైఎస్సార్‌సీపీలో కొనసాగిన శ్యామల విజయరెడ్డి, కొన్ని కారణాల వల్ల పార్టీకి దూరమవుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో నెలకొన్న విభేదాలు, అంతర్గత కుమ్ములాటలు, నాయకత్వ సమస్యల కారణంగా తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఆశించిన స్థాయిలో సహాయం చేయలేకపోతున్నాననే నిరాశ ఆయన నిర్ణయానికి కారణమైందనే చర్చ వినిపిస్తోంది. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, ఇకపై వైఎస్సార్‌సీపీతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

**సీపీఎం కంచుకోట నుంచి వైఎస్సార్‌సీపీ వరకు!**

శ్యామల విజయరెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే, చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి పంచాయతీ, పేక పంచాయతీ ల రాజకీయాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానికులు చెబుతుంటారు. గతంలో శ్యామల వెంకటరెడ్డి నాయకత్వంలో సీపీఎంకు బలమైన పట్టు ఏర్పడిన రాజకీయ నేపథ్యం ఉంది. ఆ రాజకీయ వారసత్వం



నుంచి వచ్చిన విజయరెడ్డి, అనంతరం వైఎస్సార్‌సీపీ లో చేరి ప్రజలకు మరింత చేరువ కావాలని భావించినట్లు తెలుస్తోంది. వైఎస్సార్‌సీపీ లో చేరిన కొద్దికాలానికే ఆయనకు సొసైటీ చైర్మన్‌గా అవకాశం లభించడం కూడా ఆయన రాజకీయ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. అయితే, పదవి లభించినప్పటికీ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న పరిణామాలు, విభేదాలు ఆయనను అసంతృప్తికి గురిచేశాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పేగ,ఏడుగురాళ్లపల్లి రాజకీయాలపై ప్రభావం?**

పేగ,ఏడుగురాళ్లపల్లి పంచాయతీ రాజకీయాలను ప్రభావితం చేయగల నాయకుడిగా శ్యామల విజయరెడ్డికి స్థానికంగా గుర్తింపు ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అటువంటి నాయకుడు పార్టీని వీడటం వైఎస్సార్‌సీపీకి స్థానికంగా నష్టాన్ని కలిగించే అవకాశముంది. ముఖ్యంగా గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం, ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం వంటి అంశాల్లో పార్టీకి సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే, ఆయన రాజీనామా ప్రభావం ఎంతవరకు ఉంటుందనేది రానున్న రోజుల్లో స్పష్టమవుతుంది. ఆయన వెంట ఎంతమంది కార్యకర్తలు నడుస్తారు? పార్టీ నాయకత్వం అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నం చేస్తుందా? లేక ఈ పరిణామం మరింత మంది నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరమయ్యే పరిస్థితిని సృష్టిస్తుందా? అన్నది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

**నాయకత్వానికి పరీక్షగా మారిన రాజీనామా!**

ఒక నాయకుడి రాజీనామాను కేవలం వ్యక్తిగత నిర్ణయంగా మాత్రమే చూడలేం. దాని వెనుక ఉన్న కారణాలు, స్థానికంగా ఆయనకున్న ప్రజాబలం, కార్యకర్తలతో ఉన్న సంబంధాలు కూడా రాజకీయంగా కీలకమైనవే. శ్యామల విజయరెడ్డి రాజీనామా వైఎస్సార్‌సీపీలో స్థానిక స్థాయిలో ఉన్న అసంతృప్తిపై చర్చకు తెరలేపింది. పార్టీలో విభేదాలను సకాలంలో పరిష్కరించకపోతే వాటి ప్రభావం గ్రామస్థాయి రాజకీయాలపై పడే ప్రమాదం ఉంది. నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లడం ఏ రాజకీయ పార్టీకైనా కీలకం. ఈ నేపథ్యంలో శ్యామల విజయరెడ్డి రాజీనామా చింతూరు మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకత్వానికి ఒక పరీక్షగా మారిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాజీనామాతో మొదలైన ఈ రాజకీయ పరిణామం ఎటువైపు దారితీస్తుంది? శ్యామల విజయరెడ్డి తదుపరి అడుగు ఏమిటి? చింతూరు మండల రాజకీయ సమీకరణాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయి? అన్నది వేచి చూడాల్సిందే.

# వైఎస్సార్‌సీపీలోకి 65 కుటుంబాలు!

## పేగ పంచాయతీ సురకుంటలో పార్టీలో చేరిన గ్రామస్తులు



**చింతూరు , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** చింతూరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి కొత్త చేరికలు జరిగాయి. పేగ పంచాయతీ పరిధిలోని సురకుంట గ్రామానికి చెందిన 65 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీకి ఆకర్షితులై వారు గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందామని అందుకే వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ లో కొనసాగాలని ఉద్దేశంతో పార్టీలో చేరేమని తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన కుటు ంబాలకు అండగా ఉంటామని తెలిపారు. కాగా వీరందరూ కూడా స్థానిక నాయకులు తొడం అర్జున్, జోగయ్య, రామ కృష్ణ, శ్రీరాములు, నూప కోటేశ్వర రావు, తొడం చంద్ర య్య ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్ వై. రామలింగారెడ్డి, మాజీ ఎంపీపీ నవలం ఆమల, మేడిపల్లి సుధాకర్, ఎడమ అర్జున్, పాయం చంద్రయ్య, నవలం సత్తిబాబు, కారం కన్నారావు, బి. బాబూరావు, వినం పోదయ్య, సోడే సీతయ్య, లక్ష్మయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు 2 అంజీర్ పండ్లను తింటే ఏమవుతుందో తెలుసా ?



అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండ్లు వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజూ రాత్రి పడుకునే ముందు నానబెట్టి ఉదయం తీసుకోవడం వల్ల దీన్ని లాభాలు డబుల్ అవుతాయి. అంజీర్ పండు ప్రతిరోజూ ఓ రెండు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకుందాం. అంజీర్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో కరిగే కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అంజీర్ జీర్ణ ఆరోగ్యానికి మంచిది వీటిని మన డైట్లో చేర్చుకుని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య అనేది ఉండదు. అంతేకాదు ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయప డుతుంది. అంజీర్‌లో ఎన్నో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ కే, ఏ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషి యం, ఐరన్ ఉండటం వల్ల ఇవి మన శరీర పనితీరుకు ఎంతో ఆరోగ్యకరం. అంజీర్ పండులో పొటాషియం కూడా ఎక్కువ మోతాదులో ఉ ంటుంది. ఇందులోని ఖనిజాలు గుండె ఆరోగ్యాన్ని నిర్వహిస్తాయి. ముఖ్యంగా అంజీర్‌లో ఫైబర్ అధిక మోతాదులో ఉ ంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా చెక్ పెడతాయి. అంజీర్‌లో పాలీఫెనల్స్, ఫ్లెవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సమస్య రాకుండా మన శరీరాన్ని కాపాడతాయి. అంతేకాదు అంజీర్ పండ్లను తరచూ తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. అంజీర్ పండులో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది మన కడుపును ఎక్కువ సమయంపాటు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీంతో మనం క్యాలరీలు తక్కువగా తీసుకున్నట్లవుతుంది. అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ అధిక మోతాదులో ఉంటుంది. ఇది మన ఎముక ఆరోగ్యానికి మంచిది. ఆస్టియోపోరోసిస్ రాకుండా మన ఎముకలను అంజీర్ పండు కాపాడుతుంది. అంజీర్ పండ్లను మీ పిల్లలకు కూడా ఇవ్వండి వారి ఎముకలు దృఢంగా మారతాయి. డయాబెటిస్ ఉన్నవారికి తీయగా ఏదైనా తినాలనిపిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో అంజీర్ పండును తినవచ్చు. ఈ పండు రుచి తింటే తీయగా ఉంటుంది. కానీ, మన రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెంచవు. డయాబెటిస్ వారు కూడా ఈ పండును డాక్టర్ సలహా మేరకు తీసుకోవచ్చు

# ప్రజా పోరాటాలే ఊపిరిగా..పేదల సంక్షేమమే లక్ష్యంగా

**- గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో కామ్రేడ్ కసిరెడ్డి సత్యనారాయణ**
**- 91వ వార్డు వామపక్షాల అభ్యర్థిగా బరిలోకి..**
**- నాలుగు దశాబ్దాలుగా కార్మికులు, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతర పోరాటం**



**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం దాదాపు నాలుగు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న నాయకుడు కామ్రేడ్ కసిరెడ్డి సత్యనారాయణ. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, అనేక ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రస్తుతం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు 91వ వార్డు వామపక్షాల అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నారు. పెట్టుబడిదారీ విధానాలకు, కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా గంగవరం పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడారు. ఈ క్రమంలో అనేక సందర్భాల్లో ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితాన్ని సైతం అనుభవించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన పలు ఆందోళనలు, ఉద్యమాల్లో ముందుండి పనిచేశారు.

**పేదల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం**

స్థానికంగా నివసిస్తూ నిజాయితీపరుడిగా, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తింపు పొందిన కసిరెడ్డి సత్యనారాయణ, హౌస్ కమిటీ కన్వీనర్‌గా పనిచేసిన సమయంలో ఇళ్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న గృహ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు ప్రయత్నం చేశారు. ఇటీవలి కాలంలో టిడ్కో ఇళ్ల కేటాయింపు, లబ్ధిదారులకు ఇళ్లను అందించే అంశంపై నిరంతరం కృషి చేశారు. పేద కుటుంబాలకు ఇళ్లు అందాలనే లక్ష్యంతో లబ్ధిదారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి తరఫున నిలబడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చేసిన కృషి ద్వారా అనేక కుటుంబాలకు అండగా నిలిచి, వారికి ఇళ్లు ఇప్పించడంతో వారి మనసులను చూరగొన్నారు.

**కార్మిక వర్గం నుంచి ప్రజా సమస్యల వరకు..**

కార్మికుల హక్కులు, పేదల సంక్షేమం, గృహ సమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై నిరంతరం స్పందించడం కసిరెడ్డి సత్యనారాయణ రాజకీయ ప్రస్థానంలో ప్రధానంగా కనిపిస్తుంది. పదవుల కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలన్న వామపక్ష భావజాలంతో ఆయన తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. 91వ వార్డులో వామపక్షాల అభ్యర్థిగా పోటీకి సిద్ధమైన కసిరెడ్డి సత్యనారాయణ, తన నాలుగు దశాబ్దాల ప్రజా ఉద్యమాల అనుభవాన్ని, కార్మికులు మరియు పేదల కోసం చేసిన పోరాటాలను ప్రజల ముందుంచుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనకు ఉన్న అనుభవం వార్డు అభివృద్ధికి ఉపయోగపడుతుందని వామపక్ష శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఈరోజు ఆయన ఆర్భాటాలకు దూరంగా, నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్రంగా ఆలోచించే ప్రజలు, అణగారిన వర్గాలు ఆయనకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 91వ వార్డులో ప్రతి ఒక్కరికీ నిరంతరం తాగునీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొండ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడంతో పాటు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి విద్యుత్ దీపాలు నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానని, అంతేకాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై వారి పక్షాన నిలబడి, కౌన్సిల్‌లో ప్రజల గొంతుకగా పోరాడి పరిష్కరిస్తానని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి రెండు నెలల నిత్యావసర సరుకుల పంపిణీ




**కవిటీ , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** మైత్రి జన్మదినం సందర్భంగా ఉద్దానం యూత్ క్లబ్ సేవా కార్యక్రమం పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పరిమితం చేయకుండా నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ ఉద్దానం యూత్ క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని బోరివంక గ్రామంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆసిరిపోలమ్మ అమృత కలశం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒరియా వీధికి చెందిన దమయంతి బిసాయి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.క్లబ్ అధ్యక్షుడు దీనబంధు తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్ కుమార్తె మైత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని, వారి ఆర్థిక సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి అవసరమైన సరుకులను అందజేసి, వారి కుటుంబానికి కొంత ఊరట కల్పించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు దీనబంధు మాట్లాడుతూ.. క్లబ్ సభ్యుల సహకారంతో నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పడటమే తమ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కేశవరావు, పూర్ణచందర్, డిల్లేష్, ఢిల్లీరావు, యువకులు మురళి, చరణ్, స్థానికురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవీఎంసీ 90వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి మహ్మద్ ఇమ్రాన్ నామినేషన్

**భారీ ర్యాలీతో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**





**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ):** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) నూతన 90వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మహ్మద్ ఇమ్రాన్ ఈరోజు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలను లాంఛనంగా సమర్పించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు, అశేష సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు, అభిమానుల సమక్షంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పార్టీ జెండాల రెపరెపలు, పూల వర్షం మధ్య సాగిన ఈ ర్యాలీకి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, పెద్దలు ఆయనకు ఆశీస్సులు అందించి, గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

# "జలాశయాల పరిరక్షణ మనందరి బాధ్యత

**- నీటి కాలుష్యాన్ని అరికట్టేందుకు సమష్టి కృషి అవసరం" : రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు**

**- హిమ హ్యుమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ ఆధ్వర్యంలో మేఘాద్రి గెడ్డ జలాశయ శుభ్రత కార్యక్రమం**



**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** మనకు జీవనాధారమైన జలవనరులను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు పిలుపునిచ్చారు. జలాశయాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తాచెదారం వేయడం వల్ల తాగునీరు కలుషితమవడంతోపాటు, జలచరాల మనుగడకు ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని మేఘాద్రి గెడ్డ జలాశయం (డ్యామ్) లోపల, చుట్టుపక్కల పరిసరాల్లో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు సింహాద్రి టీఎంటీ, హిమ హ్యుమానిటేరియన్ అసోసియేషన్, స్థానిక యువత ఆధ్వర్యంలో జలాశయ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు మాట్లాడుతూ, నీరు లేనిదే జీవం లేదనే ఉన్నత ఆశయంతో మన పూర్వీకులు నదులను, జలాశయాలను పవిత్రమైన క్షేత్రాలుగా భావించి గౌరవించేవారని గుర్తుచేశారు. "నీరు లేనిదే జీవం లేదు. మనకు జీవనాధారమైన తాగునీటిని అందించే జలాశయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. వాటిని ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తాచెదారంతో కలుషితం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంతోపాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుంది" అని పి.ఎస్. నాయుడు పేర్కొన్నారు. ప్రస్తుతం జలవనరుల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, ఇతర చెత్తాచెదారం కారణంగా తాగునీరు కలుషితమై ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. నీటిలో నివసించే జీవులు కూడా కాలుష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాలను పరిశుభ్రంగా ఉంచడం, వాటిలో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని అన్నారు. జలవనరుల పరిరక్షణను ప్రభుత్వాలకే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, యువత, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే జలాశయాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, భవిష్యత్ తరాలకు సురక్షితమైన నీటి వనరులను అందించవచ్చని పేర్కొన్నారు.

### జలాశయంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగింపు

ఈ సందర్భంగా హిమ హ్యుమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ సభ్యులు, స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు మేఘాద్రి గెడ్డ జలాశయంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, చెత్తను బయటకు తీసి జలాశయం లోపల, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతను ఈ సందర్భంగా అభినందించారు. జలాశయ పరిశుభ్రతను ఒక్కరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా, ప్రతి నెలా ఒకసారి మేఘాద్రి గెడ్డ జలాశయాన్ని శుభ్రపరిచేందుకు తమ సంస్థ సభ్యులు కృషి చేస్తారని హిమ హ్యుమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులోనూ పర్యావరణ పరిరక్షణ, జలవనరుల పరిశుభ్రతకు సంబంధించి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.

### ప్రముఖులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిటైర్డ్ ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పైలా సన్నీ బాబు, నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ సభ్యులు భరణి కాన రామారావు, టి.వి.డి. దాస్, ఫరూక్ ఆర్.వి.కె. నాయుడు పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ ఆదిత్య డిగ్రీ కాలేజీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జలాశయ శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమ్మవారి జాతరలో రక్తదానంతో మానవీయ సేవ



**కవిటీ , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** మణిక్యపురంలో మెగా రక్తదాన శిబిరం..30 మందికి పైగా యువత స్వచ్ఛందంగా రక్తదానం అమ్మవారి జాతర ఉత్సవాల వేళ భక్తితో పాటు సేవాభావాన్ని చాటుతూ మణిక్యాపురం గ్రామ యువత ముందడుగు వేసింది. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడాలనే సంకల్పంతో మణిక్యాపురంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.గ్రామంలో మా మాణిక్యేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా మా మాణిక్యేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో, ఉద్దానం బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో యువత రక్తదానానికి ముందుకు రావడం పలువురికి స్ఫూర్తినిచ్చింది. జాతర వంటి ఆధ్యాత్మిక వేడుకలను సామాజిక సేవతో ముడిపెడుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై అవగాహన కల్పించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవవచ్చనే సందేశాన్ని యువత చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో మా మాణిక్యేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, మా మాణిక్యేశ్వరి సేవా సమితి ప్రతినిధులు, గ్రామ యువత, పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు

**రాజుపేట నుంచి ఊరేగింపుగా తరలిన బతుకమ్మలు**



**వి.ఆర్.పురం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలంలో బతుకమ్మ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజుపేట గ్రామం నుంచి మహిళలు, స్థానిక ప్రజలు బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో విశేషంగా జరుపుకునే బతుకమ్మ పండుగను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలోనూ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ ప్రాంతానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో విడదీయలేని అనుబంధం ఉందని, గతంలో ఈ ప్రాంతం తెలంగాణ ప్రాంతంతో ముడిపడి ఉండటంతో ఇక్కడి ప్రజలు బతుకమ్మ పండుగను తమ సంస్కృతిలో భాగంగా భావించి ఘనంగా నిర్వహిస్తున్నారని స్థానికులు తెలిపారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఊరేగింపులో పాల్గొన్నారు. పండుగ వాతావరణంతో రాజుపేట గ్రామంలో సందడి నెలకొంది.



## మహిళలూ ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!

ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసర మవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసు కుందాం. విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్‌ఎ కీలక మైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి.

# ఎన్నికల వ్యయంపై నిరంతర నిఘా ఉంచాలి

## అభ్యర్థుల ఖర్చుల వివరాలను నిశితంగా పరిశీలించాలి..విశాఖ ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. వెంకట సందీప్ రెడ్డి ఐ.ఎఫ్.ఎస్



**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యయ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని వ్యయ పరిశీలకులు పి. వెంకట సందీప్ రెడ్డి అధికారులకు సూచించారు. జీవీఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో 21 ఎన్నికల సర్కిళ్ల అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లతో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, లెక్కల నమోదు, నిబంధనల అమలుపై దిశానిర్దేశం చేశారు. కార్పొరేటర్ అభ్యర్థులు గరిష్టంగా రూ.15 లక్షలు, మేయర్ అభ్యర్థులు రూ.40 లక్షల వరకు మాత్రమే ఎన్నికల కోసం ఖర్చు చేయాలని తెలిపారు. నగదు, మద్యం, బహుమతుల పంపిణీతో పాటు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అన్ని రకాల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియాలో ప్రచారమయ్యే ఎన్నికల సంబంధిత అంశాలను నిశితంగా పరిశీలించి, సంబంధిత వ్యయాలను నమోదు చేయాలని సూచించారు. జీవీఎంసీ చట్టంలోని సెక్షన్ 20(బి) ప్రకారం ఎన్నికల వ్యయానికి సంబంధించిన లెక్కలను నిర్దేశిత విధానంలో నిర్వహించి, సంబంధిత అధికారులకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించని లేదా నిబంధనలను ఉల్లంఘించిన అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించడంలో విఫలమైన అభ్యర్థులపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని, ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన అభ్యర్థులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల వ్యయ లెక్కలను సమర్పించని అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అనర్హులయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో జీవీఎంసీ ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు : అనకాపల్లి డీఎస్పీ పి.వి.వి.నరసింహారావు

## సభలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి । ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు



**అనకాపల్లి , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు పూర్తి ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా అనకాపల్లి సబ్-డివిజన్ పరిధిలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల ప్రకారం శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు తేది.14.10.2026 నుంచి క్షేత్రస్థాయిలో అమల్లోకి వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన జారీ చేసిన కీలక ఆదేశాలు మరియు మార్గదర్శకాలు: సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు: అనకాపల్లి డివిజన్ వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంది. పోలీస్ శాఖ నుంచి ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు నిర్వహించడం లేదా మైక్ సెట్లు/లౌడ్‌స్పీకర్లు వినియోగించడం చట్టరీత్యా నేరం. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (): గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని తు.చ. తప్పకుండా పాటించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై అనధికారిక ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ రాతలను అనుమతించబోము. ప్రలోభాలపై నిఘా: ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీకి పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తాము. అక్రమ రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా బృందాలు () 24 గంటలూ తనిఖీలు నిర్వహిస్తాయి. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము. శాంతిభద్రతల పరిరక్షణ: ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా సహించే ప్రసక్తే లేదు. రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంటుంది. ”ప్రజాస్వామ్య పండుగలాంటి ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, చట్టబద్ధంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీస్పీ పి.వి.వి. నరసింహారావు, తెలిపారు

## 37వ వార్డులో కూటమి అభ్యర్థిగా బుచ్చ శ్రీను నామినేషన్ దాఖలు



**విశాఖపట్నం , అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** 37 వ వార్డులో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా బుచ్చ శ్రీను నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. 37 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆయన ఆదివారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుచ్చ రాము రెడ్డి, ప్రజానీకం, అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ఊరేగింపుగా జోన్ 4 కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది.

